
# DD9 వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 268 హైదరాబాద్, ఏప్రిల్, మంగళవారం 28, 2026 పేజీలు : 06 వెల : 3.00


## వైభవంగా చౌటపల్లి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు




# క్షేత్రస్థాయిలో పని చేస్తేనే ఎమ్మెల్యే టికెట్





రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

ధాన్యం కోనే దిక్కుల లేకుండా పోయింది

బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం

ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు

బిఆరఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ తీవ్ర విమర్శలు

"చిల్లర ప్రభుత్వం" అంటూ ఘాటు వ్యాఖ్యలు

పార్లమెంట్‌లో బీఆర్ఎస్ లేకపోవడంపై ఆవేదన

రైతులు, అంబేద్కర్ విగ్రహం అంశాలపై ఆగ్రహం

పార్టీ లైన్ తప్పితే సిట్టింగ్‌లకు కూడా సీటు ఇవ్వను

తెలంగాణ భవన్‌లో బిఆరఎస్ అధినేత కెసిఆర్

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ (BRS) ప్రతినిధుల సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రస్తుత ప్రభుత్వ తీరును చూస్తుంటే రాష్ట్రం 'బొందలో పడ్డట్టు' అయిందని తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు వాడుతున్న భాషను తప్పుబడుతూ, ఇది ఒక "చిల్లర ప్రభుత్వం" అని ఆయన సంబోధించారు.
పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నా ఒక్కరు కూడా అడ్డుకోలేదని మండిపడ్డారు. అదే బీఆర్ఎస్ ఎంపీలు ఉండి ఉంటే సభలో రణరంగం సృష్టించేవాళ్లమని, తెలంగాణ హక్కుల కోసం గట్టిగా పోరాడేవాళ్లమని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాల పట్ల బీఆర్ఎస్‌కు ఉన్న చిత్తశుద్ధి మరే పార్టీకి లేదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును కేసీఆర్ తీవ్రంగా విమర్శించారు. పక్క రాష్ట్రాల ప్రజలు ..మిగతా 2లో




# బీఆర్ఎస్ ఒక చచ్చిన శవం

## ఆ పార్టీకి గతం తప్ప భవిష్యత్తు లేదని వెల్లడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ కోరతామని ప్రకటన

కోర్టు తీర్పు ప్రతిపక్షాలకు ఊరట కాదు.. ప్రభుత్వానికే విజయం

రాష్ట్రంలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీబీఆర్ఎస్ కూటమి మధ్యే పోరు

ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ కేసుల్లో దోషులెవరైనా వదిలేది లేదు

కొత్త పార్టీలకు చోటు లేదు.. ఉన్న పార్టీలే కనుమరుగవుతున్నాయి

పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం అభివృద్ధికి ఆదేశాలు

కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్న నేత.. వ్యక్తిగత ద్వేషం లేదు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శాసన మండలిలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం అనంతరం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ ఉనికిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆ పార్టీని ఒక 'సచ్చిన శవం'తో పోల్చారు. ఏ లక్ష్యంతోనైతే ఆ పార్టీ పుట్టిందో ఆ అవసరం ఇప్పుడు తీరిపోయిందని, ఇకపై దానికి రాజకీయ భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు. పదేళ్ల అధికార గర్వంతో కల్వకుంట్ల కుటుంబం ప్రజలకు దూరమైందని, అందుకే ప్రజలు వారిని తిరస్కరించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కొత్త పార్టీ పెట్టాల్సిన అవసరం లేదని, అసలు ఉన్న బీఆర్ఎస్ పార్టీనే నిలబడుతుందా లేదా అనే స్థితిలో ఉందని సెటైర్లు వేశారు. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయం కాంగ్రెస్ కూటమి మరియు బీజేపీబీఆర్ఎస్ అంతర్గత కూటమి మధ్యే సాగుతుందని జోస్యం చెప్పారు.
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణను అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి తిప్పికొట్టారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా ప్రభుత్వ విధానం ..మిగతా 2లో

# తెలంగాణను కాపాడుకుందాం

పదేళ్ల పాలనలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్ అంటూ ప్రశంసలు

14 ఏళ్ల ఉద్యమ ఫలితమే ప్రత్యేక రాష్ట్రం అని గుర్తుచేసిన వర్కింగ్ ప్రెసిడెంట్

కాంగ్రెస్, బీజేపీ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించిన కేటీఆర్

రాష్ట్ర అభివృద్ధి దెబ్బతింటోందని ఆరోపణలు

మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం

గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు పిలుపు

ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచన

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం

తెలంగాణను కాపాడుకునేందుకు పార్టీ పునరంకితమవుతుందని ప్రకటన



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి బీఆర్ఎస్ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించేలా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పదేళ్లపాటు సాగిన బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ పార్టీ జెండాను ..మిగతా 3లో

# తెలంగాణలో ఇంధన సెగ

బంకుల వద్ద వాహనదారుల బారులు

నో స్టాక్ బోర్డులతో భయాందోళనలు

హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో తీవ్ర కొరత

పెట్రోల్, డీజిల్ కోసం గంటల తరబడి క్యూ

వ్యవసాయ పనులపై డీజిల్ కరువు ప్రభావం

సిఎన్‌జి కోసం ఆటో డ్రైవర్ల తిప్పలు

నిల్వలు ఉన్నాయంటున్న పౌర సరఫరాల శాఖ

అపోహలు నమ్మవద్దని అధికారుల విజ్ఞప్తి

సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్




**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ వ్యాప్తంగా ఇంధన కొరత సామాన్య ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో గత రాత్రి నుంచి పెట్రోల్, డీజిల్ నిల్వలు నిండుకున్నాయి. ముఖ్యంగా రాజేంద్రనగర్ ..మిగతా 2లో

# బెంగాల్‌లో బీజేపీదే అధికారం

చివరి ప్రచార సభలో

ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

మళ్లీ ముఖ్యమంత్రి

ప్రమాణ స్వీకారానికి వస్తానని ప్రకటన

మే 4న ఫలితాల తర్వాత

రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు

ప్రజల అపూర్వ స్పందనపై

ఆనందం వ్యక్తం

రెండు కిలోమీటర్ల దూరం వరకూ ప్రజల

తరలివచ్చిన తీరుపై వ్యాఖ్యలు

పార్టీ కార్యకర్తగా బాధ్యతలు

నిర్వర్తిస్తున్నానని స్పష్టం

దేశ ప్రజలే తన కుటుంబమని

భావోద్వేగ వ్యాఖ్య

నాలుగు దశాబ్దాలుగా

దేశవ్యాప్తంగా పర్యటనల అనుభవం

తృణమూల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

మహిళల భద్రత,

అభివృద్ధి అంశాలపై హామీలు




# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణం

చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం

కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల హాజరు

గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదంతో నియామకాలు

ఆదివారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్న అజారుద్దీన్

కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపిన కొత్త ఎమ్మెల్సీ

రాష్ట్రంలో మైనార్టీలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్న వ్యాఖ్యలు

రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజమని అజారుద్దీన్ వ్యాఖ్యానం

జూబ్లీహిల్స్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి

సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
హైదరాబాద్‌లో రాష్ట్ర శాసన మండలిలో గవర్నర్ కోటాలో నియమితులైన ఇద్దరు ప్రముఖులు ఎమ్మెల్సీలుగా బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ఉద్యమంలో ..మిగతా 3లో

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

బీజేపీ తెలంగాణలో సెక్యులర్

ఓట్లను తొలగించేందుకు కుట్ర

చేస్తుందని విమర్శ

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం

అనే రెండు చక్రాలపై ప్రజాపాలన

సాగుతోందన్న టీపీసీసీ చీఫ్

వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు

రిపీట్ కావాలని ఆకాంక్ష



# తెలంగాణలో ఇంధన సెగ

**మొదటిపేజీ తరువాయి**

నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులపై ఉన్న బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టడంతో వాహనదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, అత్యవసర పనులపై బయటకు వచ్చే వారు ఇంధనం దొరకక సతమతమవుతున్నారు. స్టాక్ ఉన్న ఒకట్రెండు బంకుల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. గంటల తరబడి వేచి ఉన్నా ట్యాంకులు నిండటం లేదని జనం ఆవేదన చెందుతున్నారు. కేవలం పెట్రోల్ మాత్రమే కాకుండా సిఎన్‌జి స్టేషన్ల వద్ద కూడా ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు క్యూ కట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

జిల్లాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 12 బంకులు ఇంధనం లేక మూతపడ్డాయి. దీనివల్ల రవాణా రంగం పూర్తిగా స్తంభించింది. లారీలు, ట్రాక్టర్లు రోడ్డు పక్కనే ఆగిపోయాయి. ముఖ్యంగా ప్రస్తుతం పంట కోతల సమయం కావడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. వరి కోత యంత్రాలు, మొక్కజొన్న నూర్పిడి యంత్రాలకు డీజిల్ దొరక్కపోవడంతో వ్యవసాయ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పొలాల్లో ఉన్న పంటను ఇంటికి చేర్చుకోవడంలో జాప్యం జరుగుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. క్రషర్ మిల్లులు, ఇతర పారిశ్రామిక అవసరాలకు డీజిల్ అందకపోవడంతో ఆర్థిక కార్యకలాపాలు నెమ్మదించాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఒకవైపు క్షేత్రస్థాయిలో బంకులు మూతపడుతుంటే, మరోవైపు పౌర సరఫరాల శాఖ అధికారులు భిన్నమైన ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని వారు స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తప్పుడు వార్తలను నమ్మవద్దని కోరుతున్నారు. గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో ప్రతిరోజూ 9,574 కిలో లీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ సరఫరా జరుగుతోందని అధికారులు వెల్లడించారు. మొత్తం కలిపి 24,000 కిలో లీటర్లకు పైగా ఇంధనం పంపిణీ చేస్తున్నట్లు వారు వివరించారు. అలాగే వంట గ్యాస్ సరఫరాలోనూ ఎలాంటి ఆటంకాలు లేవని, ప్రతిరోజూ 2.22 లక్షల ఎల్‌పిజి సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సరఫరా గొలుసులో తలెత్తిన చిన్నపాటి సమస్యలను పరిష్కరిస్తున్నామని అధికారులు భరోసా ఇస్తున్నారు.

ఇంధన కొరతపై ప్రభుత్వం స్పందిస్తూ వినియోగదారులు సహకరించాలని విన్నవించింది. ఇంధనం దొరకదని ముందుగానే నిల్వ చేసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. పెట్రోల్ బంకుల్లో ఇంధనం లేకపోయినా లేదా ఎవరైనా అక్రమంగా నిల్వ చేసినట్లు తెలిసినా పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఫిర్యాదు చేయాలని సూచించింది. పౌర సరఫరాల శాఖ ప్రత్యేక బృందాలు బంకులను తనిఖీ చేస్తున్నాయని, విక్రయాల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం ప్రకటించింది. సామాన్యులకు, రైతులకు ఇబ్బంది కలగకుండా ఇంధన లోడ్లను వేగంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆయిల్ కంపెనీలను ఆదేశించింది. రాబోయే రెండు రోజుల్లో పరిస్థితి పూర్తిగా చక్కబడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# క్షేత్రస్థాయిలో పని చేస్తేనే ఎమ్మెల్యే టికెట్

**మొదటిపేజీ తరువాయి**

విగ్రహాన్ని చూడటానికి వస్తుంటే గేట్లు కూడా తీయకుండా అవమానించారని, తాము పోరాటం చేసిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని ఆరోపించారు. ఇక రైతుల పరిస్థితిపై స్పందిస్తూ.. ధాన్యం కొనడం చేతకాక రైతులను గోస పెడుతున్నారని, రైతు బంధు వంటి గొప్ప పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు.

తెలంగాణ ఏర్పాటు సమయంలో తాను పడ్డ కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. హైదరాబాద్ లేకుండా తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం పలుమార్లు ప్రతిపాదించినా తాను ఒప్పుకోలేదని, హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ కోసమే పట్టుబట్టి సాధించానని తెలిపారు. ఆ సమయంలో ఎంతో మానసిక క్షోభను అనుభవించినట్లు ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. రాష్ట్రం కోసం తాము పడిన కష్టాన్ని మర్చిపోయి ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు అహంకారంతో వ్యవహరిస్తున్నారని, వారి కూతలకు భయపడేది లేదని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేతకావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు.



ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆరఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్టా□న్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూల గొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆరఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రకటించారు.

# బెంగాల్‌లో బీజేపీదే అధికారం

- చివరి ప్రచార సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- మళ్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి వస్తానని ప్రకటన
- మే 4న ఫలితాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు
- ప్రజల అపూర్వ స్పందనపై ఆనందం వ్యక్తం
- రెండు కిలోమీటర్ల దూరం వరకూ ప్రజల తరలివచ్చిన తీరుపై వ్యాఖ్యలు
- పార్టీ కార్యకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని స్పష్టం
- దేశ ప్రజలే తన కుటుంబమని భావోద్వేగ వ్యాఖ్య
- నాలుగు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పర్యటనల అనుభవం
- తృణమూల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- మహిళల భద్రత, అభివృద్ధి అంశాలపై హామీలు



**పశ్చిమ బెంగాల్, (డిడి9 వార్త):**

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారానికి నేడు ముగింపు పలికిన సందర్భంగా నిర్వహించిన భారీ సభలో పాల్గొన్న ఆయన, ప్రజల స్పందనను చూస్తుంటే విజయం తమదేనని స్పష్టంగా తెలుస్తోందన్నారు. మళ్లీ ఈ రాష్ట్రానికి వచ్చేది భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికేనని ఆశాభావం వ్యక్తం చేశారు.బెంగాల్‌లోని బ్యారక్ పోర్ లో నిర్వహించిన సభలో మాట్లాడిన ప్రధానమంత్రి, మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటామని తెలిపారు. ప్రజలందరికీ మిఠాయిలు పంచుతూ విజయోత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదే ఉత్సాహంతో నేడు తాను ఇక్కడి నుంచి వెళ్తున్నానని, ప్రజల ఆశీర్వాదమే తమకు బలమని అన్నారు.

ప్రచారానికి చివరి రోజు ప్రజల నుంచి వచ్చిన స్పందన తనను ఎంతో ఆనందానికి గురిచేసిందని మోదీ తెలిపారు. తాను హెలిప్యాడ్ వద్ద దిగినప్పటి నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకూ రహదారి ఇరువైపులా ప్రజలు నిలబడి స్వాగతం పలికారన్నారు. వేలాదిమంది తనను ఆశీర్వదించడానికి వస్తారని తాను ఊహించలేదని, ఈ ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత భాజపాలో ఒక సాధారణ కార్యకర్తగా పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిర్వర్తించానని ప్రధాని వివరించారు. ఎన్నికల బాధ్యతలు స్వీకరించడం కూడా అదే క్రమంలో భాగమని చెప్పారు. తనకు వ్యక్తిగతంగా కుటుంబం అంటూ ఏదీ లేదని, దేశ ప్రజలే తన కుటుంబమని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలే తనకు ప్రేరణగా ఉంటాయని పేర్కొన్నారు.

గత నాలుగు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నానని మోదీ చెప్పారు. ప్రతి రాష్ట్రం, ప్రతి ప్రాంతం తనకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే రహదారి ప్రదర్శనలను తాను పుణ్యయాత్రలుగా భావిస్తానని పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవడం తనకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిలా ఉంటుందని తెలిపారు.

ఇదే సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణముల్‌పై ప్రధాని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన ఈ పార్టీ ఇప్పుడు తన అసలు సిద్ధాంతాలను విస్మరించిందని ఆరోపించారు. "మామాటిమనుష్" అనే నినాదంతో ప్రజలను ఆకర్షించిన నేతలు ఇప్పుడు ఆ నినాదాన్నే ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి తృణమూల్ నేతలు వ్యక్తిగత దూషణలు, బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మోదీ మండిపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం ఇప్పుడు విమర్శలతో తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.ముఖ్యంగా మహిళల భద్రత అంశంపై ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. తృణమూల్ పాలనలో మహిళలపై దాడులు పెరిగాయని, నేరస్థులు నిర్భయంగా తిరుగుతున్నారని అన్నారు. ఇది అత్యంత ఆందోళనకర పరిణామమని, సమాజంలో భయభ్రాంతులను కలిగిస్తోందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులపై కఠిన చర్యలు తీసుకుని శిక్షిస్తామని హామీ ఇచ్చారు.

అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు మోదీ తెలిపారు. పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈసారి ఎన్నికల్లో వారు స్పష్టమైన తీర్పు ఇస్తారని, భాజపాకు అవకాశం కల్పిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పారదర్శక పాలనను అందిస్తామని తెలిపారు. మొత్తంగా బెంగాల్ ఎన్నికల ప్రచారానికి ముగింపు పలికిన నేపథ్యంలో ప్రధాని మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఫలితాలపై ఉత్కంఠ నెలకొన్న ఈ సమయంలో ఆయన వ్యక్తం చేసిన ధీమా, విమర్శలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- బీజేపీ తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శ
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందన్న టీపీసీసీ చీఫ్
- వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు రిపీట్ కావాలని ఆకాంక్ష



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ప్రతి కార్యకర్త ధ్యేయం కావాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీజేపీ తన కుటిల యత్నాల్లో భాగంగా తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, అడ్డదారుల్లో ఓట్లను తొలగించే కుట్రను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, పనితీరు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం బూత్ లెవల్ ఏజెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలు మన వద్ద అమలవుతున్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఇది సాధారణ విషయం కాదని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు మళ్లీ రిపీట్ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు గెలవడమే తమ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. త్వరలో కార్పొరేషన్ పదవుల భర్తీ ఉంటుందని హామీ ఇచ్చారు. నాయకులు తమ సమయంలో 80 శాతాన్ని పార్టీ కోసం కేటాయించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉంటేనే భవిష్యత్తు విజయాలు సాధ్యమవుతాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# బీ అర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన బోథ్ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్...

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 25(డి డి 9):-**

గౌరవబీఆర్ఎస్‌పార్టీవర్కింగ్‌ప్రెసిడెంట్‌కేటీఆర్ గారి పిలుపు మేరకు,గౌరవ బోథ్ శాసనసభ్యులు శ్రీ,డా.అనిల్ జాదవ్ గారి ఆదేశానుసరం.. బీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు విజయవంతంగా ముగించుకున్న శుభసందర్భంగా బోథ్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.రాజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ నాయకులు బోథ్ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్ , కన్వీనర్ నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ.. అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బీ ఆర్ ఎస్ పార్టీది 2001 ఏప్రిల్ 27న కెసిఆర్ గారు ఎగురావేసిన గులాబీ జెండా..నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రగతి ఆత్మగౌరవనికి ప్రతికగా నిలిచిందని..కెసిఆర్ గారి ఆధ్వర్యంలో అలుపెరుగనిపోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకోవడంతో పాటు అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ముందు వరుసలో నిలబెట్టిన కేసీఆర్, బీ ఆర్ పార్టీ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ భవిషత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్తామని..ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు .. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు,మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్,గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్,మాజీ ఆత్మ ఛైర్మెన్ సుభాష్ ,యూత్ ప్రెసిడెంట్ మెడిచెల్మ ప్రవీణ్,మాజీ మండల కన్వీనర్ లింగారెడ్డి, మైనార్టీ నాయకులు రఫీ బాయ్, మహమ్మద్ రఫీ, ముబీన్, ఇఫ్తేకర్, ఫిరోజ్ ,కాలీమ్,చిలుకూరి రమణ, ఆటో మల్లేష్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ ఒక చచ్చిన శవం

**మొదటిపేజీ తరువాయి**

సరైనదేనని వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నియామకాన్ని చట్టవిరుద్ధమని చెప్పడానికి కోర్టు నిరాకరించిందని, ప్రభుత్వం జారీ చేసిన జీవో యధాతథంగా కొనసాగుతుందని గుర్తు చేశారు. కేవలం నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలని మాత్రమే కోర్టు సూచించిందని, ఇది కేసీఆర్ లేదా హరీష్ రావుకు లభించిన విజయం కాదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై తక్షణమే సీబీఐ విచారణ జరగాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తాము త్వరలోనే ఢిల్లీకి వెళ్లి సీబీఐ డైరెక్టర్‌ను కలిసి పూర్తి వివరాలు అందజేస్తామని, కేంద్రం స్పందించకపోతే తదుపరి కార్యాచరణ సిద్ధం చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ కేసులపై ముఖ్యమంత్రి నిక్కచ్చిగా మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం హైకోర్టు పర్యవేక్షణలో ఉందని, బాధ్యులైన ప్రతి ఒక్కరి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేస్తున్నామని తెలిపారు. ఈ విచారణలో ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయని వెల్లడించారు. ఫార్ములా ఈ రేస్ నిధుల మళ్లింపులో నిబంధనలు ఉల్లంఘించినందుకే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. అలాగే హైడ్రా ద్వారా అక్రమ కట్టడాల కూల్చివేతలో ప్రభుత్వం వెనక్కి తగ్గదని, ఐలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడి అక్రమ కట్టడాన్ని కూల్చడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందాలు పెట్టుకుని కాళేశ్వరంపై ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని, బండి సంజయ్ వంటి వారు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.

తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం తరహాలో అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ కేవలం కార్యాలయంగా మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల హుందాతనాన్ని ప్రతిబింబించేలా ఉండాలని సూచించారు. సభ్యులకు తగినంత ప్రైవసీ, భద్రత కల్పించడంతో పాటు పబ్లిక్ గార్డెన్‌లో వారి కోసం ప్రత్యేకంగా క్లబ్, వాకింగ్ ట్రాక్, క్రీడల సదుపాయాలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ పనులు పూర్తి కావాలని డెడ్‌లైన్ విధించారు. చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం కలగకుండా ఆధునిక మార్పులు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. కేసీఆర్ తన రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, ఆయనపై వ్యక్తిగత ద్వేషం లేదని చెబుతూనే.. కేసీఆర్ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.





## బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**బజార్ హత్నూర్, ఏప్రిల్ 27 (డిడి 9వార్త న్యూస్ ):-**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బుల చంద్రశేఖర్ అధ్వర్యంలో సోమవారం రోజు ఉదయం బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కొత్త నరసయ్య,కొన్గర్ల రాజన్న,తడక శ్రీనివాస్,సుందర్ సింగ్,కే.గంగయ్య,గాండ్ల రాజు,గాండ్ల లక్ష్మణ్, కిరప్ప శ్రీనివాస్,చెట్ల తరుణ్, గాండ్ల రవి,ప్రభాకర్, శ్రీనివాస్,విజయ్, కైలాస్ నందు కుమార్ ప్రభాకర్ సుకుమార్ దినేష్ మహేందర్ నడిపి రాజేశ్వర్ జాదవ్ సుభాష్ గంగయ్య, యోగేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేగామ గ్రామంలో ఘనంగా 26వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**బజార్ హత్నూర్, ఏప్రిల్ 27 (డిడి 9వార్త న్యూస్ ):**

బజార్ హత్నూర్ మండలంలోని దేగామ గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కానిందే రాజారాం, గ్రామ సర్పంచ్, దుర్వ లక్ష్మణ్ ఆధ్వర్యంలో 26వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మడిగే రమేష్,ఎడ్ల లింగన్న, కేసు శ్రీనివాస్ మరియు మండల నాయకులు,గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మూడురోజు జనాభ2027 గణంకాల శిక్షణ కేంద్రం ప్రారంభం చేసిన తహసీల్దార్.

**బజార్ హత్నూర్, ఏప్రిల్ 27,(డి డి 9వార్త ):-**

బజార్ హత్నూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ లో మూడు రోజుల శిక్షణ కేంద్రంను సోమవారం రోజు ఉదయం బజార్ హత్నూర్ తహసీల్దార్ కే. శ్యామ్ సుందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు.జనాభ లెక్కల సూపర్ వైజర్ లకు, ఏనుమరేటర్లకు ఇక్కడ మూడు రోజుల పాటు ఎస్. చందన్ బాబు, డబ్యూ. నార్సింగ్ లు ఇవ్వనున్నారు. ఈ రోజు 32 మంది ఏనుమారే టర్లు హాజరైనారు.తహసీల్దార్ కే శ్యామ్ సుందర్, ఎంపీడీఓ కే శ్రీనివాస్,డీటీ పవార్ హీరాలాల్, ఆర్ఐ లు రాథోడ్ నూర్సింగ్,మహేందర్, పాఠశాల ఎచ్ ఎం. భూమన్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను కాపాడుకుందాం

మొదటిపేజీ తరువాయి

ఆవిష్కరించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పుట్టుక తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆ ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ ప్రజల్లో నింపాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**ఉద్యమం నుంచి అధికారానికి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు 14 సంవత్సరాలపాటు కేసీఆర్ నిరంతర పోరాటం చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ సాధన కోసం అనేక త్యాగాలు జరిగాయని, వేలాది మంది ఉద్యమకారుల కృషి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తినే బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి దిశగా మలిచామని వివరించారు.

పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం, పారిశ్రామిక రంగం, ఐటీ, మౌలిక వసతుల అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ చెప్పారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయని ఆయన తెలిపారు.

**కాంగ్రెస్, బీజేపీపై విమర్శలు**

ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై స్పందించిన కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీల పాలనలో తెలంగాణ అభివృద్ధి దెబ్బతింటోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అదే విధంగా బీజేపీ రాష్ట్ర ప్రయోజనాలను విస్మరిస్తోందని విమర్శించారు.

తెలంగాణకు స్వయంప్రతిపత్తి, అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకునే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు.

**మళ్లీ అధికారమే లక్ష్యం**

భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై కేటీఆర్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని ప్రకటించారు. ఇందుకోసం గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచించాలని సూచించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

**పార్టీ పునరంకిత భావం**

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పునరంకిత భావంతో ముందుకు సాగుతుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

తెలంగాణను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పార్టీ మరింత శక్తివంతంగా పనిచేస్తుందని తెలిపారు.

**కార్యకర్తలకు దిశానిర్దేశం**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. సోషల్ మీడియా నుంచి గ్రామ స్థాయి సమావేశాల వరకు అన్ని వేదికల్లో పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలని చెప్పారు. పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచేందుకు కృషి చేయాలని కోరారు.



**అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి**

తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన ప్రాజెక్టులను కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలంటే బీఆర్ఎస్‌కు మరో అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అని ఆయన అభిప్రాయపడ్డారు.

మొత్తంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీ భవిష్యత్తు కార్యాచరణకు దిశానిర్దేశం చేసినట్లుగా భావించవచ్చు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రజల్లో నింపుతూ, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగాలని పార్టీ నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రసంగం స్పష్టం చేసింది.

రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించాలనే సంకల్పాన్ని కేటీఆర్ స్పష్టంగా వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై విమర్శలు చేస్తూనే ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి రావాలన్న లక్ష్యాన్ని ఆయన ముందుంచారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కార్యాచరణ, వ్యూహాలు ఎలా ఉండబోతాయన్నది ఆసక్తికరంగా మారింది.

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి

కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం, మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌లు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

శాసన మండలి భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార వేడుక సాదాసీదాగా జరిగినప్పటికీ రాజకీయంగా విశేష ప్రాధాన్యం దక్కించుకుంది.

**గవర్నర్ కోటాలో నియామకం**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలపగా, సాధారణ పరిపాలన శాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆదివారం వెలువడిన ఈ నోటిఫికేషన్ అనంతరం సోమవారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు.

ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ మేధావిగా గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర విశేషంగా నిలిచింది. అదే విధంగా మహమ్మద్ అజారుద్దీన్ జాతీయ స్థాయి క్రికెటర్‌గా గుర్తింపు పొందడమే కాకుండా రాజకీయాల్లో కూడా చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఇద్దరినీ మండలిలోకి తీసుకోవడం ద్వారా విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలన్న ప్రభుత్వ ఉద్దేశం స్పష్టమవుతోంది.

**రాజకీయ ప్రాధాన్యం**



ఈ నియామకాలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసాయి. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ నాయకుడిగా పేరుగాంచిన కోదండరాం నియామకం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీతో ఆయన సమీపత పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

అదే సమయంలో మైనార్టీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో అజారుద్దీన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఆయనకు ఉన్న ప్రజాదరణ, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రభావం దృష్ట్యా కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**అజారుద్దీన్ స్పందన**

ప్రమాణ స్వీకారం అనంతరం మహమ్మద్ అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ తన నియామకంపై ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, రాష్ట్ర మంత్రివర్గానికి, పీసీసీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా మరింత కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు.

**రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజం**

రాజకీయ జీవితంపై స్పందిస్తూ అజారుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో, వ్యక్తిగత జీవితంలో ఎత్తుపల్లాలు సహజం. వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాల్సిందే" అని అన్నారు. గతంలో ఎదురైన అనుభవాలు తనకు మరింత దృఢత్వాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించిన విమర్శలపై స్పందిస్తూ మంత్రి పదవి కేవలం ముస్లింల ఓట్ల కోసం ఇచ్చారనే ఆరోపణలను ఖండించారు. ఆ వ్యాఖ్యల్లో నిజం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొదటినుంచీ మైనార్టీలకు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.

**కోదండరాం ప్రాధాన్యం**

ప్రొఫెసర్ కోదండరాం నియామకం కూడా విశేష చర్చకు దారి తీసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన చేపట్టిన పాత్ర ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చింది. మేధావిగా, ఉద్యమకారుడిగా ఆయనకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు.

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన అనుభవం ఉపయోగపడుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా విధాన పరమైన చర్చల్లో కోదండరాం పాత్ర కీలకంగా ఉండే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**ప్రభుత్వ లక్ష్యం**

గవర్నర్ కోటాలో ఈ నియామకాల ద్వారా విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలుస్తోంది. ఉద్యమ నాయకులు, మైనార్టీ వర్గాల ప్రతినిధులు మండలిలో ఉండడం ద్వారా చట్టాల రూపకల్పనలో సమగ్రత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా మండలిలో చర్చలు సాగాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నేపథ్యంలో కొత్తగా ప్రమాణం చేసిన ఇద్దరు సభ్యుల పాత్ర కీలకంగా మారనుంది.


**సమగ్రంగా**

మొత్తంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌ల నియామకం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా భావించవచ్చు. ప్రమాణ స్వీకారం కార్యక్రమం ద్వారా వారు అధికారికంగా బాధ్యతలు చేపట్టడం, భవిష్యత్తులో మండలి కార్యకలాపాల్లో వారి పాత్రపై ఆసక్తి నెలకొంది.

మైనార్టీల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి వంటి అంశాల్లో కొత్త ఎమ్మెల్సీలు తమ ముద్ర వేయగలరా అన్నది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా ఎంతవరకు ప్రభావం చూపుతుందన్నది కూడా గమనించాల్సిన అంశంగా మారింది.

## తెలంగాణ టెట్ దరఖాస్తులకు ఈ నెల 30 వరకే ఛాన్స్

**జార్ హత్నూర్, ఏప్రిల్ 27 (డి డి 9వార్త ):**



తెలంగాణ టెట్ దరఖాస్తులకు ఈ నెల 30 వరకే ఛాన్స్ తెలంగాణ టెట్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 30వ తేదీతో ముగియనుంది. దరఖాస్తు ఫీజు జనరల్, బీసీ అభ్యర్థులకు ఒక్క పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1000 చెల్లించాలి. SC/ST/PWD అభ్యర్థులకు ఒక్క పేపర్‌కు రూ.700, రెండు పేపర్లకు రూ.950 పే చేయాలి. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు అందుబాటులోకి వస్తాయి. జూన్ 15 నుంచి 30 వరకు పరీక్షలు జరగనున్నాయి. https://tgtet.aptonline.in/ వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసుకోవచ్చు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు విలవిల

- **తెలుగు రాష్ట్రాల ప్రజలు విలవిల. తెలంగాణలో భానుడుభగ్గుమంటున్నాడు.**

**బజార్ హత్నూర్ -డిడి 9వార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ నిజామాబాద్,జగిత్యాల, కామారెడ్డి, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నల్లగొండ, ఆదిలాబాద్, భద్రాద్రి, కొముర౦భీంలలో 44 డిగ్రీలు, సిద్దిపేట, మెదక్, నారాయణపేట, నాగర్ కర్నూలు, సూర్యాపేట, ములుగు, కరీంనగర్ జిల్లాల్లో 43 డిగ్రీలు, ఖమ్మం, భూపాలపల్లి, హనుమకొండ, గద్వాల, సిరిసిల్ల, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్‌లో 43 డిగ్రీలు,రంగారెడ్డి,వనపర్తి, యాదాద్రి, మేడ్చల్‌లో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే ఏపీలోనూ 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మర్కాపురం, నంద్యాలలో అత్యధికంగా 44 డిగ్రీలు,కడప,కర్నూలు, పల్నాడు జిల్లాల్లో 43 డిగ్రీలు, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో త్వరలో ఇళ్ల పంపిణీ

- **మంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే ధన్‌పాల్ c**

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులను వేగవంతం చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కోరారు. హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆయన నియోజకవర్గంలోని గృహ నిర్మాణ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ... నాగారం, కొత్త కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని విన్నవించారు. పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్న ఇళ్లను పంపిణీ చేయకపోవడంతో మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, గతంలో వస్తువులు చోరీకి గురైన ఘటనలను ఆయన వివరించారు. అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా కేటాయించకపోవడంతో పేదలు ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విన్నపంపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అర్బన్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్రూం ఇళ్లను మే 10వ తేదీలోపు లబ్ధిదారులకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నాగారంలోని బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్లను కూడా త్వరలో



నే పూర్తి చేసి అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీడీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ లో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ వేడుకలు

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

భీమ్‌గల్ పట్టణంలోని 5వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కౌన్సిలర్ లావణ్య నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్‌రావుకు నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతూ తమ అభినందనలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, నల్లూరి శీను, నరేష్, సుమన్, సేవ కృష్ణ, ప్రశాంత్, రాకేష్, రాజేశ్వర్, బుచ్చన్నతో పాటు పలువురు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## వైద్యాధికారులకు సర్వీస్ రూల్స్, చట్టాలపై శిక్షణ

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు సర్వీస్ రూల్స్, నియమ నిబంధనలు, చట్టాలపై సమగ్ర శిక్షణను నిర్వహించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే పరిపాలనాపరమైన సమస్యలను చట్టబద్ధంగా ఏ విధంగా పరిష్కరించుకోవాలి, ఉద్యోగుల కండక్ట్ రూల్స్‌కు లోబడి ఎలా వ్యవహరించాలనే అంశాలపై రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ యోహన్ గారు కీలక సూచనలు చేశారు. జిల్లా ఆఫీసు మ్యానువల్‌లోని నిబంధనలను పాటిస్తూ, న్యాయపరమైన చిక్కులు రాకుండా విధులు నిర్వర్తించాల్సిన అవశ్యకతను ఆయన వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు చట్టానికి లోబడి వాటిని పరిష్కరించుకునే పద్ధతులు, క్రమశిక్షణతో కూడిన పనితీరుపై వైద్యాధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో సుమంత్ కుమార్, జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ సికందర్ నాయక్, డాక్టర్ సమతతో పాటు జిల్లాలోని పలు పీహెచ్‌సీల వైద్యాధికారులు పాల్గొన్నారు.





## క్షయ రహిత సమాజమే లక్ష్యం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

- **18 గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రదానం**

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

క్షయ రహిత సమాజమే ధ్యేయంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ... కేవలం 18 గ్రామ పంచాయతీలకే పరిమితం కాకుండా, జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాల్లో క్షయ రహిత సమాజం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ఐడి ఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా ఎంపికైన 18 గ్రామాలకు ఆయన చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ... టీబీ ముక్త భారత్ అభియాన్ ద్వారా పెద్ద సంఖ్యలో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ఏడాది 3,42,889 మంది జనాభాను లక్ష్యంగా పెట్టుకుని మొబైల్ ఎక్స్‌రే, సీబీనాట్ పరీక్షల ద్వారా క్షయ రోగులను గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది మార్చి 24న ప్రారంభించిన 2.0 వెర్షన్‌లో భాగంగా 112 గ్రామాల్లో డిజిటల్ ఎక్స్‌రే, టీబీనాట్ మిషన్లతో పాటు హెచ్ఐవి, బీపీ వంటి ఇతర ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు. క్షయ రహిత గ్రామ పంచాయతీల ఎంపికలో భాగంగా పోతునూరు, తాళ్లరామడుగు గ్రామాలు సిల్వర్ అవార్డులను దక్కించుకోగా, మరో 16 గ్రామ పంచాయతీలు కాంస్య అవార్డులను అందుకున్నాయి. క్షయ వ్యాధి నియంత్రణలో విశేష కృషి చేసిన రేడియోగ్రాఫర్ కాలేద్, ఎస్టీఎస్ ప్రతినిధులు స్రవంతి, పద్మ, టీబీహెచ్‌బీలు అబ్దుల్ అహ్మద్, విజయమాల, ల్యాబ్ టెక్నీషియన్ స్వరాజ్యకు జ్ఞాపికలను అందించి సత్కరించారు. అనంతరం టీబీ ముక్త భారత్ అభియాన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఏ పీడీ సాయన్న, డీపీఓ శ్రీనివాస్, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి, ఇతర అధికారులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## గోహత్యలను అరికట్టాలని కోరుతూ తహసీల్దార్ కు వినతి

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

దేశవ్యాప్తంగా చేపట్టిన గో రక్షణ ఉద్యమంలో భాగంగా భీంగల్ మండల కేంద్రంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గోవులను జాతీయ జంతువుగా ప్రకటించాలని మరియు దేశవ్యాప్తంగా గోహత్యలను పూర్తిగా అరికట్టి, గోసంరక్షణకు కట్టుబడి ఉండాలని కోరుతూ భీంగల్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు వెయ్యి మంది ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రాలను తహసీల్దార్‌కు సమర్పించారు. గోసంరక్షణ బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బోనికే రజనీకాంత్, దుర్గ ప్రసాద్, ఆడిచర్ల ప్రమోద్, మనోజ్ కుమార్, నాగరాజ్, రామకృష్ణ, నీలం సాదు తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు, మండలాల్లో తహసీల్దారులకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమంలో భాగంగానే భీంగల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు విహెచ్‌పి ప్రతినిధులు తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించిన ఆయన, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి చట్టపరంగా తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పలు ఫిర్యాదులకు సంబంధించి పోలీస్ కమిషనర్ స్వయంగా ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సి.ఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యల తీవ్రతను తెలుసుకోవడంతో పాటు పరిష్కార మార్గాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలు నిర్భయంగా, ఎటువంటి పైరవీలు లేదా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పోలీసు సేవలను స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత చేరువ కావడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు.



## గోవును జాతీయ మాతగా ప్రకటించాలని డిమాండ్ – బీర్కూర్‌లో సంతకాల సేకరణ, ర్యాలీ

**బీర్కూర్, ఏప్రిల్ 27 (డిడి9 వార్త):**

బీర్కూర్ మండలంలో గోసంరక్షణ ఆహ్వాన్ అభియాన్ ఆధ్వర్యంలో గోవును జాతీయ మాతగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అన్ని గ్రామాల్లో విస్తృతంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం కామప్ప చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అక్కడికి చేరుకున్న అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గోసంరక్షణ ఆహ్వాన్ అభియాన్ మండల అధ్యక్షుడు మాదరి శేఖర్, భరత్, గోమాత సేవకులు నాగెల్ల సాయికిరణ్, మల్లెల యోగేష్, పోంచు గోండ, చేపూరి హనుమాన్లు, వడ్ల బసవరాజ్, సాయిబాబా, ప్రవీణ్, గురుస్వామి పండరి, బలరాం, నిఖిల్, రమేష్ తదితర యువకులు పాల్గొన్నారు.



## గన్నిసంచులు లభించక -మళ్ళీ మొదటికొనచ్చిన రైతుల కష్టాలు.

**బజార్ హత్నూర్, ఏప్రిల్ 27- డిడి 9వార్త న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని మొక్క జొన్న రైతుల కష్టాలు మళ్ళీ మొదలయ్యాయి. గన్ని సంచులు లభించక ఈ తిప్పలు వచ్చి పడింది.ఈ నెల 22 వ తేదీన స్థానిక పి ఎ సి ఎస్ కార్యాలయంలో భోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతులు మీదుగా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా, 24వ తేదీ నుంచి కొనుగోలుప్రారంభమయ్యాయి.ఐతేమొక్కజొన్న సంచులు (గన్నిసంచులు ) లేక రైతుల కష్టాలు మళ్ళీ మొదటికి వచ్చినట్లు అయినది.అకాల వర్షాలు వెంటాడుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులకు రైతులు అటు ఎండకు తాళలేక, వర్షం పడుతుందేమోనని పాలితిన్ పారిలు కప్పుకుంటూ పండించిన పంటకు చేల్లో కంటే ఎక్కువ రక్షణ కల్పిస్తూ కాపలా ఉంటున్నారు.అప్పుడప్పుడు ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు. ఇదే విషయాన్ని మార్క్ ఫెడ్ డీఎం ను చరవాణిలో సంప్రదించగా సంచులు (గన్నిబ్యాగులు) సప్లయి ఉందన్నారు. అలాగేగన్నిబ్యాగుల విషయం పై కాంట్రాక్టర్ ను చరవాణిలో విలేకరులు సంప్రదించగా మీకు ఏమి తెలుసు, మీరు ఎవరు, ఏమి తెలుసుకోకుండా మాట్లాడుతున్నారుఅనిఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. అధికారులు గన్ని సంచులు సరిపోయినంత ఉన్నాయని ఒక దిక్కు చెపుతుంటే మరోదిక్కు కాంట్రాక్టర్ ఇష్టరీత్తిన, దురుసుగా మాట్లాడడం ఎంత వరకు సమంజసం అని విమర్శలకు దారి తీస్తోంది.ఇకనైనా రభీ మొక్కజొన్న, జొన్న రైతుల కష్టాలను అధికారులు లోతుగా చొరవ చేసుకునీ రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**డిడి9 వార్త గుడిహత్నూర్:**

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్టీ జెండాను ఎగురవేసి, నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా పార్టీ సిద్ధాంతాలు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ పాత్ర గురించి నాయకులు ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధికి పార్టీ చేసిన సేవలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు.



# మహిళలను అలా చూడొద్దు... అభిమానికి ప్రీతి జింటా రిప్లయ్

- మహిళలను ట్రోఫీలుగా చూడవద్దని స్పష్టం చేసిన నటి ప్రీతి జింటా
- ట్రోఫీలు వస్తువులు, వాటిని సొంతం చేసుకుంటారు కానీ మహిళలను కాదని వ్యాఖ్య
- సన్నీ డియోల్‌తో 'లాహోర్ 1947' చిత్రంలో నటిస్తున్నట్లు వెల్లడి
- ఈ ఏడాది తన రెండు సినిమాలు విడుదలవుతాయని తెలిపిన ప్రీతి
- క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్‌పై ప్రశంసలు కురిపించిన నటి

**డీడీ9 వార్త :**

ఐపీఎల్‌లో తన జట్టు పంజాబ్ కింగ్స్ విజయాలతో ఉత్సాహంగా ఉన్న నటి ప్రీతి జింటా, సోషల్ మీడియాలో ఓ అభిమాని చేసిన 'ట్రోఫీ' కామెంట్‌పై ఆసక్తికరంగా స్పందించారు. మహిళలను ట్రోఫీలుగా చూడవద్దని, వారి స్థానం గాజు అల్మారాల్లో కాదని, మనసులో అని ఆమె పేర్కొన్నారు.
సోమవారం నాడు ప్రీతి జింటా ఎక్స్ వేదికగా అభిమానులతో '#pzchat' పేరుతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ అభిమాని, "ఆమె ఓ ట్రోఫీ కాబట్టే, ఆమె జట్టు ఇంతవరకు ట్రోఫీ గెలవలేదు" అనే వైరల్ ట్వీట్‌ను ప్రస్తావించారు. దీనికి ప్రీతి బదులిస్తూ, "మీ అభిమానానికి ధన్యవాదాలు. కానీ నిజం చెప్పాలంటే ఏ మహిళ కూడా తనను తాను ట్రోఫీగా భావించుకోవాలనుకోదు. ట్రోఫీలు వస్తువులు, వాటిని సొంతం చేసుకుంటారు. మహిళలు అలా కాదు. ట్రోఫీలను గాజు అల్మారాల్లో పెడతారు, మహిళల స్థానం జీవితంలో, మనసులో ఉంటుంది" అని పేర్కొన్నారు.
ఇదే సెషన్‌లో తన రాబోయే సినిమాల గురించి కూడా ఆమె పంచుకున్నారు. "చాలా కాలంగా ఓ పీరియడ్ ఫిల్మ్‌లో నటించాలని ఉండేది. ఆ కోరిక 'లాహోర్ 1947' చిత్రంతో తీరింది. విద్వేషాల నడుమ వికసించిన ప్రేమకథ ఇది. నాకు ఇష్టమైన దర్శకుడు రాజ్ కుమార్ సంతోషి, నటుడు సన్నీ డియోల్‌తో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. దీనితో పాటు 'వైబ్' అనే తేలికపాటి కామెడీ చిత్రంలో కూడా నటిస్తున్నట్టు చెప్పారు. ఈ రెండు సినిమాలు ఈ ఏడాదే విడుదల కానున్నాయని వెల్లడించారు. క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌పై అడిగిన ప్రశ్నకు, "శ్రేయస్ స్ఫూర్తిదాయకమైన, వ్యూహాత్మక నాయకుడు. అతను పిల్లలతో అద్భుతంగా ఉంటాడు, అందుకే మా పిల్లలు అతడిని ప్రేమగా శ్రేయస్ భయ్యా అని పిలుస్తారు" అని ప్రీతి ప్రశంసించారు.




## చిన్నస్వామి స్టేడియంలో విధ్వంసం.. 240 సీసీ కెమెరాల ధ్వంసం.. ఇద్దరు నిందితుల అరెస్ట్



- ఆర్‌సీబీ-జీటీ మ్యాచ్ సందర్భంగా చిన్నస్వామి స్టేడియంలో భారీ భద్రతా లోపం
- 240కి పైగా సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్
- సబ్ కాంట్రాక్ట్ సంస్థకు చెందిన ఇద్దరు ఉద్యోగుల పనేనని నిర్ధారణ
- రూ.10 లక్షల బకాయిలు చెల్లించలేదనే ఆగ్రహంతో ఈ చర్య
- క్యూబన్ పార్క్ పీఎస్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**డీడీ9 వార్త :**

ఐపీఎల్ 2026 మ్యాచ్ సందర్భంగా బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో భారీ భద్రతా వైఫల్యం వెలుగుచూసింది. ఈ నెల 24న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), గుజరాత్ టైటాన్స్ (జీటీ) మధ్య జరిగిన మ్యాచ్‌కు ముందు స్టేడియంలోని నిఘా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన ఇద్దరు వ్యక్తులను బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో దాదాపు 240 సీసీ కెమెరాలు పనిచేయకుండా పోయాయి.
పోలీసుల ఎఫ్ఐఆర్ ప్రకారం చిత్రదుర్గ జిల్లా హిరియూర్‌కు చెందిన మంజునాథ్ (37), ఉత్తరప్రదేశ్‌కు చెందిన అబ్దుల్ కలాం (19) ఈ విధ్వంసానికి పాల్పడినట్లు గుర్తించారు. వీరు స్టేడియం డిజిటల్ సర్వైలెన్స్ బాధ్యతలు చూస్తున్న ఐవీఎస్ డిజిటల్ సొల్యూషన్స్ అనే సంస్థ కింద సబ్ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. డీయాక్టివేట్ చేసిన యాక్సెస్ కార్డును ఉపయోగించి, నిందితులు ఉదయం 11:30 గంటలకు స్టేడియంలోని సీసీటీవీ కంట్రోల్ రూమ్, సర్వర్ రూమ్ వంటి నిషేధిత ప్రాంతాల్లోకి ప్రవేశించారు. అక్కడ నెట్‌వర్క్ వీడియో రికార్డర్లు (NVRs), ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్లను ధ్వంసం చేశారు. దీంతో ఎంట్రీ గేట్లు, కాన్కోర్సులు, డీ కార్పొరేట్ స్టాండ్ వంటి కీలక ప్రాంతాల్లోని కెమెరాలు పనిచేయడం మానేశాయి.
సుమారు రూ.10 లక్షల బకాయిలు చెల్లించకపోవడంతోనే ఆగ్రహంతో ఈ విధ్వంసానికి పాల్పడినట్లు నిందితులు విచారణలో అంగీకరించినట్లు సమాచారం. అయితే, ఈ వాదనపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. కాంట్రాక్టర్ల పర్యవేక్షణ, యాక్సెస్ కంట్రోల్ విధానాల్లోని లోపాలను కూడా పరిశీలిస్తున్నారు.
స్టేడియం నిఘా వ్యవస్థలతో సంబంధమున్న స్టాక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగి ఆదిత్య భట్ ఫిర్యాదు మేరకు క్యూబన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితులు సున్నితమైన ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు సీసీ ఫుటేజీలో రికార్డయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే అధికారులు అప్రమత్తమై, ప్రత్యామ్నాయ భద్రతా ఏర్పాట్లు చేయడంతో మ్యాచ్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా ముగిసింది. ఇదిలా ఉంటే.. ఐపీఎల్ 2026 షెడ్యూల్ ప్రకారం ఆర్‌సీబీ ఇప్పటికే బెంగళూరులో తన హోం మ్యాచ్‌లను పూర్తి చేసుకుంది. మిగిలిన మ్యాచ్‌లను రాయ్‌పూర్‌లో ఆడనుంది.





# వైభవంగా చౌట్‌పల్లి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

చౌట్‌పల్లిలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంకురార్పణతో మొదలైన ఈ ఉత్సవాలు మే 3వ తేదీ వరకు అత్యంత వైభవంగా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, నాంది, ఇడాహవాచనం, పరిషద్ దక్షిణ, ఋత్విక్ వరణం, అఖండ దీపారాధన, మృత్సంగ్రహణం, పుట్ట బంగారం వంటి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం పులకించిపోయింది. సహస్రాధిక ప్రతిష్ఠాపనాచార్య, రాష్ట్ర ఉగాది నంది పురస్కార గ్రహీతలు బ్రహ్మశ్రీ కప్పగంతుల గంగాప్రసాద్ దీక్షితుల పర్యవేక్షణలో వేద పండితుల బృందం వైదిక కార్యక్రమాలను నిర్వహించగా, ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల అమరనాథాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 28న ఉదయం ధ్వజారోహణము, మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణోత్సవం, సాయంత్రం అశ్వవాహన సేవ నిర్వహించనున్నారు. 29న వాహన సేవలు, నిత్యహోమము, గజవాహన సేవలు చేపడతారు. 30న నరసింహ జయంతి, గరుడవాహన సేవ ఉండగా, మే 1న మహా జాతరతో పాటు రథోత్సవం కన్నుల పండువగా జరగనుంది. ఆ రోజు ఉదయం 6:30 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పించి, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేస్తారు. మే 2న పూర్ణాహుతి, చక్రతీర్థం, స్నపన తిరుమంజనం కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మే 3న పుష్పయాగము, నాగవల్లి పూజలతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. ఈ కార్యక్రమంలో చౌట్‌పల్లి గ్రామ అభివృద్ధి సంఘం సభ్యులు, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సేవా ట్రస్ట్ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.









# సాలూరలో నిజామాబాద్ మేయర్ దంపతులకు ఘన సన్మానం

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

సాలూర మండల కేంద్రంలో సోమవారం నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమా రాణి రమేష్ దంపతులకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రతినిధులు మేయర్ ఉమా రాణి రమేష్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ... నిజామాబాద్ నగర అభివృద్ధిలో మేయర్ ఉమా రాణి రమేష్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మేయర్ దంపతులు చూపిస్తున్న చొరవను వారు ప్రశంసించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి సాలూర విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం పట్ల మేయర్ దంపతులు స్పందిస్తూ... ముదిరాజ్ సంఘం చూపిన ప్రేమ, ఆత్మీయత ఎంతో గొప్పవని, ప్రజల సేవలో నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నగర ప్రగతికి మరింత శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సాలూరలో జనగణన శిక్షణ ప్రారంభం

- మూడు రోజుల పాటు కొనసాగనున్న అవగాహన తరగతులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నుంచి జనగణన2027కు సంబంధించి మూడవ దశ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని మండల చార్జ్ ఆఫీసర్, తహసీల్దార్ నవాజ్, మండల అభివృద్ధి అధికారి, అదనపు చార్జ్ ఆఫీసర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 37 మంది ఉపాధ్యాయులు ఎన్యుమరేటర్లుగా, ఆరుగురు సూపర్వైజర్లు పాల్గొంటున్నారు. జనగణన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సేకరించాల్సిన వివరాలు, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై శిక్షకులు ఆర్. శివకుమార్, బి. శివకుమార్ సమగ్రంగా అవగాహన కల్పిస్తున్నారు. జనగణన పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన సాంకేతిక అంశాలు, సమాచార నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ తరగతుల్లో వివరించారు.



# బోధన్ కోర్టు ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభం

- ప్రజలకు మజ్జిగ పంపిణీ
- చేసిన న్యాయమూర్తులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

ఎండల తీవ్రత దృష్ట్యా కోర్టుకు వచ్చే కక్షిదారుల దాహార్తిని తీర్చేందుకు బోధన్ పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండల న్యాయ సేవా సంస్థ మరియు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి కాంచన రెడ్డి, ప్రథమ శ్రేణి జూనియర్ సివిల్ జడ్జి మార్కెల్ పూజిత, అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివసాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలకు, కక్షిదారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఎండల నుంచి ఉపశమనం కోసం న్యాయ సంస్థ చేపట్టిన ఈ చొరవపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు దేశాయ్, ఉపాధ్యక్షులు కె. విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు, ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

- సాలూర తహసీల్దార్‌కు వినతి

**బోధన్, నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 27(డీడీ9 వార్త) :**

గో సమ్మాన్ అభియాన్‌లో భాగంగా సాలూర మండల కేంద్రంలో ప్రజలు నిరసన గళం వినిపించారు. గోవులను భారత జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను పూర్తిగా అరికట్టాలని కోరుతూ మండల తహసీల్దార్‌కు నవాజ్ కు వినతి పత్రం అందజేశారు. మండల వ్యాప్తంగా ప్రజల నుంచి సేకరించిన వేలాది సంతకాలతో కూడిన ఈ పత్రాన్ని రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్ మరియు ముఖ్యమంత్రికి పంపాలని వారు కోరారు. భారతీయ జీవన విధానంలో గోవు ఒక అంతర్భాగమని, అటువంటి పవిత్రమైన గోవును రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హిందూ బంధువులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గోమాతను కాపాడుకోవడానికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడ్డుర్ రాజేశ్వర్, వడ్ల దత్తు రామ్, గొనె ప్రవీణ్, లోకప్పగారి లక్ష్మణ్, వడ్ల గజానంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అలా ఎమోషనల్ అవడానికి కూడా
# ధైర్యం కావాలి

'ఏక్ దిన్'తో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వనున్నారు నటి సాయి పల్లవి. ఆమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్‌తో కలిసి ఆమె నటించిన ఈ సినిమాను సునీల్ పాండే తెరకెక్కించారు. ఇది మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈవెంట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. హిందీ ప్రేక్షకులు తనను ఎలా స్వీకరిస్తారోనని ఆందోళనగా ఉన్నట్లు తెలిపారు.

"నేను ఎన్ని మంచి సినిమాల్లో నటించానో నాకు తెలియదు. కానీ, ఇండస్ట్రీలోని గొప్ప ప్రతిభావంతులతో కలిసి పని చేశానని మాత్రం చెప్పగలను. అలాంటి వారి మధ్య ఉండడం నాకు ఆనందంగా ఉంది. కెరీర్‌లో ఇక్కడివరకు వచ్చానంటే అది నా అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమా చూసి ఆమిర్‌ఖాన్ అందరి ముందు ఎమోషనల్ అయ్యారు. అలా భావోద్వేగానికి గురవ్వాలన్నా ధైర్యం కావాలి. నేను అలా అందరిలో ఎమోషనల్ కాలేను. సినిమా చూస్తున్నప్పుడు ఈ లైట్స్ కొంచెంసేపు ఆగిపోతే బాగుండు అని కోరుకున్నా. ఎందుకంటే నాకు కూడా కన్నీళ్లు వచ్చాయి. కంట్రోల్ చేసుకున్నా" అని చెప్పారు. జునైద్ మంచి సహనటుడని సాయి పల్లవి అన్నారు. ఇది బాలీవుడ్‌లో తన తొలి చిత్రమని.. హిందీ మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తప్పులు పోతే క్షమించాలని కోరారు.

సునీల్ పాండే దర్శకత్వం వహించిన 'ఏక్ దిన్'కు ఆమిర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరించారు. తెలుగులో 'ఒక రోజు' టైటిల్‌తో రానుంది. ఈ చిత్రం గురించి ఆమిర్ మాట్లాడుతూ.. "దర్శకుడు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. విజయం సాధిస్తుందో, లేదో ఎవరికీ తెలియదు. కానీ, మనం కథకు ప్రాణం పోసి చూపించగలిగామా లేదా అన్నదే నాకు ముఖ్యమైన విషయం. నా దృష్టిలో విజయానికి అదే మొదటి కొలమానం. వాస్తవానికి సినిమా విజయాన్ని అర్థం చేసుకోవడానికి వసూళ్లు ముఖ్యమే కానీ, నచ్చని సినిమా బాగా ఆడితే ఆ విజయంతో నేను సంతోషంగా ఉండలేను" అని అన్నారు.



## పొద్దున్నే నిండే పర్సు.. ఖర్చు చేయకపోయినా సాయంత్రానికి ఖాళీ..

ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ లెక్కలేనంత డబ్బు కావాలని.. కానీ, ఆ డబ్బు కంటే విలువైనది మరొకటి ఉందని అదే సమయమని దర్శకుడు పూరి జగన్నాథ్ చెప్పారు. డబ్బు సంపాదించొచ్చు.. పోగొట్టుకోవచ్చు.. కష్టపడితే మళ్లీ సంపాదించవచ్చు. కానీ, గడిచిపోయిన సమయాన్ని మాత్రం ఏం చేసినా తిరిగి తీసుకురాలేమని అన్నారు. కాలం రియల్ కరెన్సీ అని దాని విలువ తెలుపుతూ వీడియో విడుదల చేశారు.

"అందరికీ దేవుడు ఇచ్చింది రోజుకి 24 గంటలు మాత్రమే. ఎన్ని గంటలు ఉన్నాయని కాదు ఆ 24 గంటలు ఎలా ఖర్చు పెట్టామనేది ముఖ్యం. డబ్బు కోసం రాత్రి, పగలు కష్టపడతాం. ఆరోగ్యం పాడు చేసుకుంటాం. కానీ, డబ్బు కంటే విలువైన సమయాన్ని మాత్రం పట్టించుకోం. టైం గురించి వివరంగా చెప్పాలంటే.. ప్రతి ఉదయం మన పర్సు టైంతో నిండిపోయి ఉంటుంది. కానీ, రాత్రి అయ్యేసరికి నువ్వు ఏం చేసినా, చేయకపోయినా ఖర్చు అయిపోయి ఖాళీ అవుతుంది. మళ్లీ ఉదయం చూసుకుంటే పర్సు నిండా 24 గంటలు నిండి ఉంటాయి."

"టైంని వృథా చేసినా కరిగిపోతుంది.. తెలివిగా ఇన్వెస్ట్ చేసినా అయిపోతుంది. ఈ రెండింటిలో మనం ఏం చేస్తున్నామనేది ముఖ్యం. ఎన్నేళ్లు కష్టపడినా పర్లేదు ఏదో రోజు బోలెడంత డబ్బు సంపాదించి మిగిలిన జీవితమంతా హ్యాపీగా బతుకుదామనుకుంటాం. బాగా సంపాదించిన తర్వాత ఎంజాయ్ చేయడానికి టైం మిగిలిఉండదు. అందుకే అది రియల్ కరెన్సీ. డబ్బు మాయలో పడి కుటుంబంతో గడిపే అరుదైన క్షణాలు కోల్పోతాం. మిత్రులతో గడిపే అందమైన సాయంత్రాలు మిస్ అవుతాం"



"రోజులో నాలుగు గంటలు ట్రాఫిక్, ఇంకో నాలుగు గంటలు చిరాకులో గడిచిపోతాయి.. మిగతావి నిద్రలో అయిపోతాయి. ఈరోజు కాకపోతే రేపు గుడ్‌న్యూస్ వింటామని ఎదురుచూపులతో నెలలు, సంవత్సరాలు అయిపోతున్నాయి. ఇలా మన జీవితంలో ఎంత పోగొట్టుకున్నామో మనకి కరిగిపోయిన కాలమే చెబుతుంది. ఈ భూమ్మీద మనకి లిమిటెడ్ అవర్స్ ఉన్నాయి. వాటిని జాగ్రత్తగా ఖర్చు పెట్టుకోవాలి. ఎంత సంపాదించినా ఏదో ఒకరోజు ప్రాణం వదిలేస్తాం. అందుకే వీలైనన్ని మధుర క్షణాలు మన అకౌంట్‌లో పడితే పుట్టినందుకు, ఇక్కడ గడిపినందుకు ఓ అర్థం ఉంటుంది. లేదంటే ఈ జర్నీ మొత్తం వృథానే" అంటూ పూరి జగన్నాథ్ సమయం గొప్పతనాన్ని తెలిపారు.

# నేను నమ్మిన కథ ఏక్‌దిన్

'ఏక్ దిన్' సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందో లేదో తెలియదు కానీ, దీని విషయంలో చిత్రబృందం మాత్రం సంతోషంగా ఉందన్నారు బాలీవుడ్ నటుడు, నిర్మాత ఆమిర్ ఖాన్. ఆయన నిర్మాతగా.. తన కుమారుడు జునైద్ ఖాన్, సాయి పల్లవి జంటగా రూపొందించిన చిత్రమే 'ఏక్ దిన్'. తెలుగులో 'ఒక రోజు' టైటిల్‌తో రానుంది. సునీల్ పాండే తెరకెక్కించిన ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్ మాట్లాడుతూ.. "నిజానికి 'ఏక్ దిన్' చాలా చిన్న సినిమా. ఇందులో కొత్త నటీనటులున్నారు. జునైద్ తన కెరీర్‌ను ఇప్పుడే ప్రారంభించాడు. హిందీలో సాయి పల్లవి నటించిన తొలి చిత్రమిది. కాబట్టి ఈ సినిమాకు ఆదరణ లభించడానికి కొంచెం ఎక్కువ సమయం పడుతుందని భావించాను. అందుకే ప్రచారం త్వరగా ప్రారంభిచాలనుకున్నా. ఇది నేను నమ్మే కథ. నేను కూడా భావోద్వేగాలకు సులభంగా లోనయ్యే ప్రేక్షకుణ్ణే. దర్శకుడు ఈ సినిమా కోసం చాలా



కష్టపడ్డారు. విజయం సాధిస్తుందో లేదో ఎవరికీ తెలియదు. కానీ, నా వరకూ ముఖ్యమైన విషయం.. మనం కథకు ప్రాణం పోసి చూపించగలిగామా లేదా అన్నదే. నా దృష్టిలో విజయానికి అదే మొదటి కొలమానం. వాస్తవానికి సినిమా విజయాన్ని అర్థం చేసుకోవడానికి వసూళ్లు ముఖ్యమే కానీ, నచ్చని సినిమా బాగా ఆడితే ఆ విజయంతో నేను సంతోషంగా ఉండలేన''న్నారు.

## యాత్ర సినిమాల్లోకి వస్తాడా?
## కొడుకు ఎంట్రీపై ధనుష్ ఏమన్నారంటే

హీరోల తనయులు ఎప్పుడెప్పుడు సినిమాల్లోకి వస్తారో అని అభిమానులు ఆసక్తి చూపిస్తుంటారు. స్టార్ కిడ్స్ టీనేజీలోకి రాగానే ఆ ఉత్సాహం మరింత ఎక్కువ అవుతుంది. కోలీవుడ్ ప్రముఖ నటుడు ధనుష్ పెద్ద కొడుకు యాత్ర విషయంలోనూ ఇంతే. దర్శకుడిగానూ సత్తా చాటిన ధనుష్.. తానే కొడుకుని హీరోగా లాంచ్ చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఓ ఈవెంట్‌లో యాత్ర సినిమాల్లోకి ఎప్పుడొస్తాడన్న ప్రశ్నపై ధనుష్ స్పందించారు.

"కుటుంబ పరిస్థితుల కారణంగా 16 ఏళ్లకే నేను చిత్ర పరిశ్రమలోకి వచ్చా. యాత్రకు ఇప్పుడు 19 ఏళ్లు. అయినా నాకు చిన్నోడిలానే కనిపిస్తాడు. భవిష్యత్తులో తను ఏమవుతాడో నాకింకా తెలియదు. సినిమాల్లోకి వస్తాడా, లేదా? అన్నది ఇప్పుడే చెప్పలేను" అని అన్నారు. 'కర'తో ప్రేక్షకులను పలకరించేందుకే సిద్ధమయ్యారు ధనుష్. ఆయన హీరోగా విఘ్నేశ్ రాజా తెరకెక్కించిన పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇది. ఈ నెల 30న తెలుగులోనూ విడుదల కానుంది.





## ఈ సినిమాలో హీరో నేను కాదు.. ఆయనే

సూర్య హీరోగా ఆర్జే బాలాజీ తెరకెక్కించిన సినిమా 'కరుప్పు'. తెలుగులో 'వీరభద్రుడు'. త్రిష హీరోయిన్. మే 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి మదురైలో ఈ మూవీ ఆడియో విడుదల వేడుక ఘనంగా జరిగింది. తన ప్రసంగంతో సూర్య అభిమానులను ఆకట్టుకున్నారు. అభిమానులు తనను గత 28 ఏళ్లుగా సపోర్ట్ చేస్తున్నారని, వారి ప్రేమ వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానంటూ థాంక్స్ చెప్పారు. మదురై తనకెంతో ప్రత్యేకమని, ఇక్కడ లభించే ఆహారం ఇష్టమన్నారు.

'కరుప్పు' గురించి మాట్లాడుతూ.. "ఈ సినిమాలో హీరో నేను కాదు. కరుప్పస్వామి హీరో. మనపై మనకు నమ్మకం ఉంటే.. అద్భుతాలు తప్పక జరుగుతాయి. ఆర్జే బాలాజీ క్రియేటివ్ డైరెక్టర్. ఈ చిత్రం విషయంలో టెక్నికల్ టీమ్ కీలకం. స్టంట్స్, సంగీతం సినిమాలో హైలైట్. 'కరుప్పు' ఫస్టాఫ్ ఎమోషనల్‌గా, సెకండాఫ్ ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుంది. మా పని నిజాయతీగా పూర్తి చేశాం. ఫలితం మీ చేతుల్లోనే ఉంది. మే 14న థియేటర్లలో కలుద్దాం" అని పేర్కొన్నారు. దర్శకుడు ఆర్జే బాలాజీ 'కరుప్పు' ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. "సూర్య సర్‌ని ఫ్యాన్స్ ఎలా చూడాలనుకుంటున్నారో అలా చూపించే ప్రయత్నం చేశా. 45 నిమిషాల పాటు కథ విని నటించేందుకు వెంటనే అంగీకరించారు. సాధారణంగా స్టార్ నటుల చిత్రాల్లో.. హీరోలకు ఎక్కువ స్క్రీన్ ప్రెజెన్స్ ఉంటుంది. కానీ, 'కరుప్పు'లో హీరో లేని సన్నివేశాలు చాలానే ఉన్నాయి. ఈ విషయంలోనూ సూర్య నో చెప్పలేదు" అంటూ కొనియాడారు.



## ఒక్క ఛాన్స్.. ఒకే ఒక్క ఛాన్స్ ప్లీజ్.. బోయపాటికి ఛాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా లేని స్టార్స్

టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ బోయపాటి శ్రీను ప్రస్తుతం తన నెక్స్ ప్రాజెక్ట్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. 'అఖండ 2' ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోవడంతో ఆయనతో సినిమాలు చేసేందుకు టాలీవుడ్ అగ్ర హీరోలు వెనకాడుతున్నట్లు ఇండస్ట్రీ టాక్. ముఖ్యంగా తన ఫేవరెట్ హీరో నందమూరి బాలకృష్ణ కూడా మరో అవకాశం ఇచ్చేందుకు ప్రస్తుతానికి ఆసక్తి చూపడం లేదని సమాచారం.

దాంతో తన తదుపరి సినిమాను పాన్ ఇండియా లెవల్లో ప్లాన్ చేసిన బోయపాటి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు రానా దగ్గుబాటిలను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. అది వర్కవుట్ కాకపోవడంతో బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్‌కు కూడా ఒక భారీ మాస్ కథను వినిపించారు. కానీ అక్కడి నుండి కూడా సరైన రెస్పాన్స్ రాకపోవడంతో బోయపాటి తన చూపును కోలీవుడ్ వైపు మళ్లించారు. తాజా సమాచారం ప్రకారం కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ బోయపాటి శ్రీనుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గతంలో బోయపాటి అగ్ర హీరో సూర్య కోసం ఒక పవర్‌ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. అయితే సూర్య డేట్స్ ఖాళీ లేకపోవడంతో ఇప్పుడు అదే కథను కొద్దిపాటి మార్పులతో కార్తీతో చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కార్తీకి తెలుగులో మంచి మార్కెట్ ఉంది అలాగే బోయపాటి మార్క్ మాస్ ఎలిమెంట్స్ కార్తీ బాడీ లాంగ్వేజ్‌కు సరిగ్గా సెట్ అవుతాయని అభిమానులు భావిస్తున్నారు. అయితే బోయపాటి సితార ఎంటర్టైనమెంట్స్ ఓ సినిమా చేయాల్సి ఉంది. మరి కార్తీతో సీతారాలో సినిమా చేస్తారా లేదా మరో బ్యానేర్ లో చేస్తారా అనేది చూడాలి.



## సుడిగాలి సుధీర్ హీరోగా
# 25 కోట్ల సినిమా

సుడిగాలి సుధీర్ బుల్లితెరపై చేసే సందడి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు, ఆయన ఎక్కడ ఉంటే అక్కడ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ. తాజాగా నిహారిక కొణిదెల నిర్మాణంలో రూపొందుతున్న 'ఆట' డాన్స్ షోకి సుధీర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ షోకి సంబంధించిన తాజా ఎపిసోడ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ విశేషాలు ఇక్కడ చూద్దాం. సాధారణంగా డాన్స్ షోలలో జడ్జిల మధ్య లేదా కంటెస్టెంట్ల మధ్య చిన్నపాటి సరదా సంభాషణలు సహజం. కానీ, తాజా ఎపిసోడ్‌లో సుధీర్ రేంజ్ ఒక్కసారిగా పాన్ ఇండియా స్థాయికి వెళ్ళిపోయిందా? అనేలా చర్చ సాగింది. షో మధ్యలో నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. సుధీర్ హీరోగా తాను ఒక భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించి కొన్ని ఆసక్తికర విషయాలు కూడా వెల్లడించారు. తన తండ్రి నాగబాబు చెప్పడంతో సుమారు 25 కోట్ల భారీ బడ్జెట్ తో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇస్తున్నారని చెప్పడంతో అందరూ షాక్ అయ్యారు.

సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ కూడా ఈ షోలో జడ్జిగా ఉన్నారు. ఆమె సైతం సుధీర్‌తో మరో సినిమా అనౌన్స్ చేశారు. శరత్ కుమార్‌కు సుధీర్ నచ్చడంతో తాము చేయబోయే ప్రాజెక్ట్ గురించి చెబుతూ, ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నట్లు వెల్లడించి సెట్‌లో కలకలం రేపారు. వరుసగా ఇద్దరు స్టార్ ప్రొడ్యూసర్లు ఆఫర్లు ఇవ్వడంతో సుధీర్ కాసేపు గాల్లో తేలిపోయారు. అయితే, వెంటనే తనదైన స్టైల్‌లో స్పందించిన సుధీర్.. తనకు ప్రస్తుతం చాలా బిజీ షెడ్యూల్ ఉందని, డేట్స్ అడ్జస్ట్ చేయడం కష్టమని కేవలం నిహారిక సినిమాకి మాత్రమే తన డేట్స్ ఇస్తున్నానని, రాధిక ప్రాజెక్ట్ ప్రస్తుతానికి



చేయలేనని చెప్పడంతో సెట్ మొత్తం నవ్వులతో నిండిపోయింది. సుధీర్ ఒక సినిమాకు 25 కోట్ల బడ్జెట్, అనిరుద్, రెహమాన్ లాంటి దిగ్గజ మ్యూజిక్ డైరెక్టర్లు అనగానే ఫ్యాన్స్ కూడా కాసేపు నమ్మేశారు కానీ, ఇదంతా కేవలం షో రేటింగ్ కోసం, ప్రేక్షకులను అలరించడం కోసం నిహారిక మరియు రాధికా శరత్ కుమార్ కలిసి చేసిన ఒక ఇంట్రెస్టింగ్ ప్రాంక్ అని చివరలో తేలింది. ప్రస్తుతం ఈ 'ఆట' డాన్స్ షో ఎపిసోడ్‌కు సంబంధించిన క్లిప్పింగ్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## డబ్బు పెట్టే వాడికి లేని నొప్పి
# మనకెందుకు?

త్వరలో గాయపడ్డ సింహం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న జేడీ చక్రవర్తి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల సినిమా ఇండస్ట్రీలోని " హీరోలకు డూప్స్ వాడకం " అనే అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. ప్రస్తుత కాలంలో స్టార్ హీరోలు సెట్స్‌కు రాకపోయినా, డూపులు, ఫేస్ స్వాప్ టెక్నాలజీతో సినిమాలు పూర్తి చేస్తున్నారనే విమర్శలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. సినిమా అనేది కోట్లాది రూపాయల వ్యాపారం. ఒక హీరో సెట్‌కు రావడం లేదని, డూపులతో మేనేజ్ చేస్తున్నారని తెలిసినా నిర్మాతలు, దర్శకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? దానికి సమాధానం ఒక్కటే మార్కెట్ వాల్యూ. నిర్మాతకు కావాల్సింది లాభం.

హీరో సెట్‌కు వస్తున్నాడా లేదా అనేది వారికి సెకండరీ. సినిమా పూర్తయ్యి, థియేటర్లలో కాసులు కురిపిస్తే చాలు. సదరు హీరోకి ఉన్న క్రేజ్ వల్ల సినిమా అమ్ముడుపోతుంటే, నిర్మాతకు ఆ టెక్నికల్ అడ్జస్ట్‌మెంట్లతో పెద్దగా ఇబ్బంది లేదు. సినిమాని అనుకున్న టైమ్‌కి పూర్తి చేయడం దర్శకుడి బాధ్యత. హీరో డేట్స్ దొరకనప్పుడు లేదా ఇతర కారణాల వల్ల షూటింగ్‌కు రానప్పుడు, అందుబాటులో ఉన్న సాంకేతికతను వాడుకుని అవుట్‌పుట్ రాబట్టుకోవడమే ప్రా



క్టికల్ అని వారు భావిస్తున్నారు. డబ్బులు పెట్టే వాళ్ళకి లేని నొప్పి మనకెందుకు... ఆడియన్స్ చూసేసి ఏంటి సింపుల్...కంటెంట్ నచ్చితే చూస్తారు లేదంటే చూడరు...ఈ డూపులు ఇవన్నీ పట్టించుకోరు...గెడ్డం దెగ్గర VFX... హెడ్ స్వాప్ అని మీరెందుకు బుర్రలు బాదుకుంటున్నారు...వాళ్ళే చెప్తున్నారుగా...మాకు ఆరు నెలలు VFX వర్క్ జరిగింది ఇంత ఖర్చు అయింది అని" అంటూ జేడీ కీలక వ్యాఖ్యలు చేశారు.